# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 310 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.04.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించాల్సిందిగా విద్య అయితే శాఖ మంత్రి నారా లోకేష్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 3

రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాలవిద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో మంత్రి లోకేష్ చర్చించారు.

## విజయవాడ వల్లభనేని వంశీకి ఈనెల 17 వరకు రిమాండ్.



విజయవాడ నివాస్ న్యూస్ మార్చి 3

గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో పీటీ వారెంట్ దాఖలు చేసిన సీఐడీ పోలీసులు. ఇదే కేసులో జైలు నుంచి వంశీని 3 ఏ.సీ ఎం.ఎం కోర్టులో వర్చువల్ గా కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో బెయిల్ పిటిషన్లు ఇటీవల డిస్ ఫోజ్ చేసిన హై కోర్టు.

## ఉత్తమ్ కుమార్ పై సీఎం ప్రశంసలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 3

టి జిటన్నెల్ ప్రమాద ఘటనలో తన కన్నా మంత్రి ఉత్తమ్ కుమార్ గొప్పగా పని చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. 'ప్రమాదం జరిగిన వెంటనే యంత్రాంగమంతా ఘటనా స్థలానికి వెళ్లింది. టీమ్ లీడర్ గా నేను మా టీమ్ ని పర్యవేక్షించాను. ఎయిర్ ఫోర్స్ ఉన్న అనుభవంతో ఉత్తమ్ ఈ ఘటనను డీల్ చేశారు. ప్రతిపక్ష నేతలు మతితప్పి తనపై విమర్శలు చేస్తున్నారు.' అని సీఎం రేవంత్ అన్నారు

## పోసానిని కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు వేసిన పిటిషన్ పై విచారణ ఈ నెల 5కు వాయిదా వేసిన కోర్టు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 3

పోసాని బెయిల్ పిటిషన్ పై కూడా విచారణ 5కు వాయిదా కాసేపట్లో నరసరావుపేట పోలీస్ స్టేషన్ కు పోసాని కృష్ణమురళి రాజంపేట సబ్ జైలు నుంచి పీటీ వారెంట్ పై పోసాని నరసరావుపేట పిఎస్ కు తరలింపు...

## జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో పతకం సాధించిన తొలి భారతీయురాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 3

జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో పతకం సాధించిన తొలి భారతీయురాలు జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో పతకం సాధించిన మొదటి భారతీయ జిమ్నాస్ట్‌గా అరుణా రెడ్డి నిలిచారు. క్రీడాకారుల వెనుక ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమైన కథలు ఉంటాయి. 2018లో జరిగిన ప్రపంచకప్‌లో మహిళలవాల్ట్‌లోకాంస్య పతకాన్ని సాధించి చరిత్ర సృష్టించింది. ఈ అవార్డును సంపాదించేందుకు ఆమె 13 ఏళ్లకు పైగా శిక్షణ తీసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఈ జిమ్నాస్టిక్‌కి కరాటేలో బ్లాక్ బెల్ట్ కూడా ఉంది.

## క్షేత్రస్థాయిలోకి కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 3

ఏపీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ క్షేత్రస్థాయిలో కార్యాచరణలోకి దిగుతున్నారు. పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశాలకు శ్రీకారం చూడుతున్నారు. తొలుత గాంధీభవన్లో మెదక్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశాలను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ భేటీలో మీనాక్షి పాల్గొని శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. పార్టీ బలోపేతానికి ఏ చర్యలు తీసుకోవాలో చర్చిస్తారు.

## దేశంలో ఎటు వెళ్లిన తగ్గని మంత్రి సీతక్క క్రేజ్

### మంత్రి సీతక్క స్పీచ్ తో కరతాళ ధ్వనులు, కేరింతలతో దద్దరిల్లిన వనపర్తి సభ ప్రాంగణం

### తెలంగాణ మహిళా సంఘాల ధన శిరి సంపదమంత్రి సీతక్క.



వనపర్తి నివాస్ న్యూస్ మార్చి 3

సంకల్పం వీడని నేస్తం, సందేశం పలికే మాటలు, పేదోళ్ళ కన్నీరు తుడిచే ఉక్కు కనిక, అందరికోసం అనుక్షణం తపించే స్వభావం, ప్రజల బాధలే తన బాధలుగా భావించి శ్రమించే గుణం. గోస పడే గరీబ్ గుడిసెలో వెలిసిన దీపమై, తల్లడిల్లిన ఆకలి గుండెకు ఆసరాగా నిలిచెను. పేదల పేగు బంధమై, మానవత్వానికి చిరునామాగా, ఉదయించే పొద్దుగా, ఎదురేమున్న తడబడకా ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేయడానికి సిద్ధపడ్డ సీతక్క నేడు తెలంగాణ మహిళా సంఘాల ధన, సిరి, సంపదగా నిలిచారు. ఈరోజు వనపర్తి లో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క స్పీచ్ కు కరతాల ధ్వనులు, కేరింతలతో దద్దరిల్లింది సభా ప్రాంగణం. మంత్రి సీతక్క, సభ వేదికగా మాట్లాడుతూ. మట్టి గడ్డ, మాణిక్యం గడ్డ అయిన పాలమూరు నుంచి వచ్చి రాష్ట్రాన్ని ఏలుతున్న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఖ్యాతిని దేశానికి చాటుతున్నారన్నారు. అధికారం వచ్చిన క్షణం నుంచి ఆడబిడ్డల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచి, మార్పు తీసుకురావాలన్న లక్షంతో, మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు పనిచేస్తున్నారాణి అన్నారు. ఏ బిజినెస్ ఉన్నా మహిళల్ని అందులో భాగస్వామ్యం చేస్తున్నారు. ఒక కుటుంబంలో ఆడవాళ్లు అభివృద్ధి చెందితేనే ఆ కుటుంబం అంతా అభివృద్ధి చెందుతుంది, తద్వారా ప్రాంతమంతా బాగుంటది అందుకే ఇప్పటికే ఈ ఏడాదిలో రూ. 21 వేల కోట్ల రుణాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందని అన్నారు. మార్చి 8న హైదరాబాదులో పెద్ద ఎత్తున మహిళలతో మీటింగ్ ఏర్పాటు చేస్తున్నాం పేర్కొన్నారు. మహిళా సంఘ సభ్యులు దురదృష్ట్యా వశాత్తు చనిపోతే గతంలో ఏలాంటి భరోసా లేదు కానీ మా ప్రభుత్వం ఈ ఏడాదిలో మరణించిన 400 మంది మహిళా సభ్యులకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వబోతున్నా విషయం తెలియజేశారు. మహిళలంతా వ్యాపారాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని మీ కుటుంబ సభ్యుడిగా సీఎం ఆకాంక్షిస్తున్నారన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లతో పాటు వ్యాపారాల్లో మహిళలను ప్రొత్సహిస్తు ఒక సోదరుడిలా మన మహిళల కోసం నిరంతరం పరితపించే నాయకుడు రేవంత్ రెడ్డి ని మహిళలంతా దీవించాలని కోరారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా ప్రజా ప్రభుత్వాన్ని దీవించేందుకు అశేషంగా తరలి వచ్చిన మహిళా లోకానికి ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతున్న తరుణంలో కేరింతలు, కరతాల ధ్వనులతో నిలబడి సీతక్క కి మహిళా లోకం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్స్ (ఐటిఐ) ముఖ్యమంత్రి ఆరా

హైదరాబాద్ నివాస్ న్యూస్



మార్చి 3 ను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏ టి సి) గా తీర్చిదిద్దుతున్న పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఆరా తీశారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడేషన్ పనులపై ముఖ్యమంత్రి, కార్మిక శాఖ ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో రూపుదిద్దుకుంటున్న ఏటీసీలు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో తప్పనిసరిగా ఒకటి ఉండేలా చూడాల్సిందేనని ముఖ్యమంత్రి , స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాలని చేయాలని, ఐటీఐలు లేని కేంద్రాల్లో కొత్తగా ఏటీసీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. నియోజకవర్గ కేంద్రాల్లో లేదా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏటీసీల్లో అవసరమైన సిబ్బంది ఇతర వివరాలను అధికారులు వివరించగా, సిబ్బంది నియామకాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధులను వెంటనే అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అలాగే గిగ్, ఫ్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్ విషయంలో పూర్తి స్థాయి అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భారి ఎత్తున బీజేపీలోకి చేరికలు





హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 3

మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సమక్షంలో మాధారం మరియు మంత్రీకుంట గ్రామం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ మరియు బి ఆర్ ఎస్ నాయకులు చేరికలు వద్ద అశోక్, ఆది శంకర్, రమేష్, సత్యనారాయణ, నవీన్,శేఖర్ ,పరేషరం సింగ్, విఠల్ సింగ్ ,గోవింద్ సింగ్ ,ఉమేష్ ,సునీల్,అనిల్, ఆకాష్, మహేష్ ,రాకేష్ లాల్ ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కప్ జగన్ రెడ్డి సీనియర్ నాయకులు రమణ సింగ్,మహేష్ యాదవ్,కార్తీక్ యాదవ్ మరియు వికాస్ సింగ్ పాల్గొన్నారు

## టెన్త్ క్లాస్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

వికారాబాద్ :నివాస్ న్యూస్ ప్రతినిధి నీది బ్యాడ్ క్యారెక్టర్ అంటూ నింద వేస్తూ హాస్టల్‌లోని తన తోటి విద్యార్థుల ఎదుట విద్యాబుద్ధులు చెప్పాల్సిన టీచర్లే అవమానించడంతో ఆ అవమానం భరించలేక ఓ విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ మొదటి అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన ముక్కగల్ల తబితా (15) జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కొత్తగడి హాస్టల్‌లో 10వ తరగతి చదువుతోంది. ఈ అమ్మాయిది బ్యాడ్ క్యారెక్టర్ అంటూ టీచర్లు తన తోటి విద్యార్థుల ఎదుట అవమానించారని, ముఖ్యంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఘోరంగా అవమానించారని విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఫిబ్రవరి 24న జరిగింది.

# అర్హులందరికీ. ఇందిరమ్మ.ఇండ్లను అందిస్తాం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని నారాయణపేట జిల్లా ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని కాంసాన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు లబ్ధిదారులు ఎవరు అధైర్య పడద్దని అర్హులైన ప్రతి లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇంటిని ఇవ్వడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు ఎంపీడీవో సాయి ప్రకాష్ తాసిల్దార్ సింధుజ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు


# ఆత్మకూర్లో భూ కబ్జాలపై ప్రత్యేక కమీషన్తో విచారణ జరిపించాలి: సిపిఐ




న్యూస్ ప్రతినిధి

ఆత్మకూరులో భూకబ్జాలపై ప్రత్యేక కమిషన్ వేసి విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ఆత్మకూరు పట్టణం బాబా నగర్ కాలనీ టిఎన్జీవో భవన్ పక్కన 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి షాపులు నిర్మిస్తున్నారని కమీషనర్ టి పి ఓ ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో 5 రోజులపాటు నిర్మాణాలు ఆపాలని, ఆక్రమణదారుపై చర్య తీసుకోవాలని నిరసన దీక్ష చేపట్టినా చర్య తీసుకోలేదని వారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వ భూములను సబ్ రిజిస్టర్ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని దృష్టికి తెచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కబ్జాలపై కలెక్టర్కు వివరించామని తగు చర్య తీసుకుంటామని సానుకూలంగా స్పందించారన్నారు. ఆత్మకూరులో ప్రైవేట్ వెంచర్లు వేసినప్పుడు 10 శాతం భూమిని ప్రజల సౌకర్యం కోసం ఖాళీగా ఉంచగా, ఆ భూములను కొందరు కబ్జా చేశారన్నారు. స్మశాన వాటిక భూములను కూడా ఆక్రమించారన్నారు కబ్జా చేసిన భూములకు సబ్ రిజిస్టర్ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్నారు. బంగారు శ్రీనివాసులు రోడ్డున ఆక్రమించి నిర్మిస్తున్న రెండు షాపుల నిర్మాణాన్ని ఆపాలని కమీషనర్ కు టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని, నిర్మాణం కొనసాగుతూనే ఉందన్నారు. కారకులైన కమీషనర్ టిపిఓ సబ్ రిజిస్టార్ లను సస్పెండ్ చేయాలన్నారు. చర్య తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జే రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ ,శ్రీహరి, మండల నేతలు లక్ష్మీనారాయణ చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యార్థులను 1, 2 నిమిషాలు ఆలస్యమైనా అనుమతిస్తాం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 3

ఇంటర్ పరీక్షల్లో ప్రతిసారి విధించే ఒక నిముషం ఆలస్యం నియమాన్ని ఈసారి కొంత సడలించిన ప్రభుత్వం పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 9 గంటల తర్వాత 1, 2 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతిస్తామని స్పష్టం చేసిన ఇంటర్మీడియట్ బోర్డ్

# ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

నివాస్ న్యూస్ ప్రతినిధి

ముధోల్ : మండలం లోని చించాల గ్రామంలోసోమవారం పెద్దమ్మ తల్లి అలయ మొదటి సంవత్సరం వార్షికోత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు.పూజారి శివ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, అర్చనలు, హారతి తదితర పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్న దాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద లస్మన్న, మైశా లస్మన్న,ఒరగంటి పండరి,శివురాం, తునుకు హన్మండ్లు, తానుర్ పండరి,ముత్తన్న,లక్ష్మీ కాంత్, భైరోళ్ల నడిపి లస్మన్న, భైరోళ్ల చిన్న లస్మన్న, సాయన్న,ఈరన్న,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ఎయిర్ పోర్ట్ పై నిర్ణయం తీసుకుంటాం కేంద్రమంత్రి



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 3

తెలంగాణ ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే ఎయిర్పోర్టు పనులు వేగవంతం చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ కు క్లియరెన్స్ తన హయాంలోరావడం సంతోషకరంగా ఉందన్నారు. భద్రాద్రి ఎయిర్పోర్టు విషయంలో కొత్త స్థలం ఫీజిబులిటీని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 3

శింగనమల నియోజకవర్గము గార్లదిన్నె మండలం, మర్తాడు గ్రామస్తులు కూడేరు వద్ద జరిగిన ఆటో–కారు ప్రమాదంలో నలుగురి మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్యే శ్రావణి, పేర్కొన్నారు. ఈ ఘటన చాలా తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, ఆదుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి, మాట్లాడుతూ తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడం, క్షణాల్లో ప్రాణాలు గాల్లో కలిసిపోతుండడం చాలా ఆందోళన కలుగుతుందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో అతివేగమే కారణమని తెలుస్తుందన్నారు. ఈ విషయం పట్ల ద్విచక్ర వాహనదారుల నుంచి ఆటోలు, ఐచర్ వ్యాన్లు, పెద్ద వాహనాలు, తదితర వాహనాల డ్రైవర్లు ప్రభుత్వం, పోలీసులు పేర్కొన్న సూచనలను పాటించి, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.

# రేపే సెమీస్.. భారత్ కీలక బౌలర్ దూరం




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 3

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ సెమీస్కు చేరుకున్న సంగతి తెలిసిందే. మంగళవారం దుబాయ్ వేదికగా జరిగే మ్యాచ్లో ఆస్ట్రేలియాతో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్కి ముందు భారత్కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ మహ్మద్ షమీ గాయం కారణంగా మ్యాచ్కి దూరమయ్యాడు. న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో బ్యాటింగ్ సమయంలో పరుగు తీస్తుండగా బంతి తగిలి అతని భుజానికి గాయమైంది. దీంతో బౌలింగ్ సమయంలో షమీ 4 ఓవర్లు మాత్రమే చేశాడు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చట్ట వ్యతిరేకం.




నివాస్ న్యూస్ ప్రతినిధి.

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చట్ట వ్యతిరేకం ఇష్టానుసారం సర్క్యులేట్ చేస్తామంటే చట్టం చూస్తూ ఊరుకోదు ఎమ్మెల్యే పరువుకు భంగం కలిగించే వారిని బజారుకీడుస్తాం దోషులను వెతికి పట్టుకోవడంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరి భగ్గుమన్న నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు

బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడు, చిన్న స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగినటువంటి బీసీ వర్గానికి చెందిన డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ఎదుగుదలను చూసి ఓర్వలేకే, త్వరలోనే మంత్రి పదవి దక్కుతుందన్న అక్కసుతోనే ఆయనను అడ్డుకోవడానికి పనిగట్టుకుని మరి ఆయన మీద అసత్య ప్రచారాలు చేస్తూ రహస్య పత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు విడుదల చేస్తున్నారని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ కుమార్, నాయకులు కోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ గతంలో ఎమ్మెల్యే టికెట్ దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు ఆయన దగ్గర డబ్బులు లేవని, ఆయన ఎమ్మెల్యేగా గెలవలేడని అసత్య ప్రచారాలు చేసి ఆయనను నిందించారని, తాజాగా ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇప్పుడు డబ్బులు భారీ స్థాయిలో కూడ పెట్టుకుంటున్నారని నిందలు వేస్తున్నారని, అతి త్వరలో ఆయనకు మంత్రి పదవి రాబోతుందని, వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తే నియోజవర్గంలో తమకు రాజకీయంగా భవిష్యత్తు ఉండదనే అక్కసు తోనే కొందరు రహస్యంగా ఎమ్మెల్యే పేరు మీద అసత్య ప్రచారాలతో కరపత్రాలు విడుదల చేస్తున్నారని భగ్గుమన్నారు. పుట్టుకతోనే వాకిటి శ్రీహరి గారు 130 ఎకరాల ఆస్తిపరుడని, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత 100 ఎకరాలను ఆయన పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. గత 18 సంవత్సరాల లో జరగని అభివృద్ధి కేవలం 14 నెలలోనే చేసి చూపించాడని, ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత 18 రోజుల్లోనే సంగం బండ కెనాల్ బండరాయిని పగలగొట్టేందుకు రైతుల ఖాతాలో కోట్ల రూపాయల నిధులు జమ చేశారని గుర్తు చేశారు. మక్తల్ నియోజవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటుతోపాటు, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న డయాలసిస్ సెంటర్ ను తాజాగా ప్రారంభించుకున్నారని గుర్తు చేశారు. దీంతో పాటు నియోజవర్గంలో దాదాపు 170 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, 150 పడకల ఆసుపత్రిని అతి త్వరలో ప్రారంభించుకునేందుకు చర్యలు చేపడుతున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా దాదాపు 30 సంవత్సరాలకు పైగా ప్రజల డిమాండ్ లో ఉన్న మక్తల్ –పేట –కొడంగల్ ఎత్తిపోతల పథకంతో ఉట్కూరు పరిసర ప్రాంతాల్లో సాగుభూములకు సాగునీరు ఇచ్చేందుకు ఎత్తిపోతల పథకాన్ని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. యాసంగి సీజన్లో రైతులు సాగు నీళ్లకు ఇబ్బందులు పడుతుంటే కర్ణాటక ప్రభుత్వం ,అక్కడి సీఎం సిద్ధిరామయ్యతో మాట్లాడి దాదాపు 5 టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయించిన అపర భగీరథుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని కొనియాడారు.

రోజుకు దాదాపు 18 గంటలు ఎమ్మెల్యే కష్టపడుతున్నారని, ఎమ్మెల్యే కు మంత్రి పదవి వస్తే రాబోయే 20 ఏళ్లు నియోజవర్గంలో తమకు అవకాశం దక్కబోదనే అక్కసుతోనే కుట్రల కు తెరలేపుతున్నారని భగ్గుమన్నారు. అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో సర్కులేట్ చేయడం కూడా చట్ట విరుద్ధమని, పోలీసులు వారి పని వారు చేసుకుంటారని, చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, చట్ట వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు సర్క్యులేట్ చేసిన వారిపై నర్వలో పోలీసులు చర్యలు తీసుకున్నారని, దీనిని బిజెపి నాయకులు తప్పు పట్టడం సరికాదని సూచించారు. భవిష్యత్తులో బిజెపి పార్టీ అగ్రనేతలపై సోషల్ మీడియాలో ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే వారు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా ఎలాంటి అసత్య ప్రచారాలు ఏ పార్టీకి చెందిన వారు సైతం సర్కులేట్ చేయకూడదని సూచించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో పాటు ఆయన కుటుంబ సభ్యుల పైన గుర్తు తెలియని వ్యక్తులు చేస్తున్న కుట్రలను అతిత్వరలో పోలీసులు బయటపెడతారని, అందుకు వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పోలీసులకు ఇప్పటికే రహస్య పత్రాలపై ఫిర్యాదు చేసినా దోషులను వెతికి పట్టుకోవడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని, ఇది ఎంత మాత్రం సరి కాదని, వెంటనే పోలీసులు విచారణ చేపట్టి దోషులను త్వరగా గుర్తించాలని కోరారు. సోషల్ మీడియాతో పాటు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సైతం వాస్తవాలను తెలుసుకొని ప్రచురించాలని సూచించారు. సోషల్ మీడియాతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా .. ఏ వేదిక పైన అయినా అభివృద్ధిపై చర్చించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తోపాటు కాంగ్రెస్ నాయకులం తాము అంతా సిద్ధమని సవాల్ విసిరారు.

అసత్య ప్రచారాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి సమిష్టిగా మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయత్రి అనిల్, గొల్లపల్లి నారాయణ, వల్లంపల్లి లక్ష్మణ్, ఆడం శ్రీనివాసులు, వాకిటి శ్యామ్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్ , శ్రీనివాసులు, రంజిత్ రెడ్డి, నేతలు రాయికోడ్ ఆనంద్, హేమ సుందర్, శంషుద్దీన్, గడ్డం రమేష్, వాకిటి హనుమంతు, ఓబ్లేష్, చెన్నయ్య గౌడ్, కర్ని దత్తు, బహదూర్, గుంతలి రవి,నాగరాజ్, అశోక్ గౌడ్, నీలాగౌడ్, ఆనంపల్లి రమేష్, శేఖర్, బ్యాగరి సురేష్, మెకానిక్ రాము బోయ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ‘ప్రతీ ఒక్కరు తమ ఆత్మ సంరక్షణార్థం మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాలి ఏ.ఎస్ ఐ అనురాధ!

## ఘనంగా ముగిసిన రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలు

గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 3



ఈ సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరూ తమ తమ ఆత్మ సంరక్షణార్థం మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణను పొంది రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమమైన ప్రతిభకు కనబరిచి జీవిత సాఫల్యతను సాధించిన నాడే ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుందని మహా విశాఖ ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్సై అనురాధ అన్నారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)75వ వార్డులో ఉన్న పెదగంట్యాడ ఉక్కు కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్(సీడబ్ల్యూసీ)లో"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్"అధ్యక్ష కార్యదర్శులు అండిబోయిన అప్పారావు,మరల భాస్కరరావుల సంయుక్త ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన పవర్ లిఫ్టింగ్–2025 పోటీలు నేటితో ముగిశాయి,ఈ కార్యక్రమానిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది,అంతర్జాతీయ బంగారు పతక విజేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాత కార్పోరేషన్ మాజీ డైరెక్టర్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అండిబోయిన లక్ష్మీ,ఫోర్త్ టౌన్ ఏఎస్ఐ అనురాధ లు హాజరై ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు,సర్టిఫికెట్లను వారి అమృత హస్తాల మీదుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రధానం చేశారు,ఈ పోటీల్లో సబ్ జూనియర్ కేటగిరీలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంకు చెందిన గుత్తుల శ్యామ్ తేజ"స్ట్రాంగ్ మెన్ టైటిల్"ను,వివిధ కేటగిరీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు,మెడల్స్,సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది,అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథుల్లో ఒక్కరైనా అంతర్జాతీయ బంగారు పతక విజేత అండిబోయిన లక్ష్మీ మాట్లాడుతూ ఈ పోటీల్లో అత్యుత్తమమైన ప్రతిభను కనబరిచి,విజేతలైన క్రీడాకారులను అసోసియేషన్ సభ్యులు జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు తీసుకు వెళ్ళటం జరుగుతుందని,అలాగే క్రీడలు ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని,ప్రతీ ఒక్కరుకూడా విద్యార్థి దశ నుంచే ఈ క్రీడల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధను కనబరిచి ఉన్నతమైన స్థాయికి చేరుకోవడం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ఎంతగానో దోహదపడతాయని,అంతేకాకుండా క్రీడల్లో గెలుపోటములను సమపాళ్లలో తీసుకునే సామర్థ్యం క్రీడాకారులు పెంపొందించుకోవాలని,క్రీడలు ఆడటం వల్ల ప్రతీ ఒక్కరు శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని సభికుల హర్షధ్వానాల మధ్య సగౌరవంగా తెలియజేశారు,మహత్తరమైన ఈ క్రీడా వేడుకలో అంతర్జాతీయ బంగారు పతక విజేత రాపాక రమేష్ యాదవ్,గుత్తుల రాంబాబు,పేర్ల సత్యారావు, అప్పారావు,శ్యామ్,శశి,త్రినాథరావు,రేష్మ,అప్పలరాజు,పుల్లయ్య రాజు,శ్రీనివాస్ ,క్రీడాకారులు, క్రీడాభిమానులు, విశ్లేషకులు, న్యాయ నిర్ణేతలు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వివిధ జిల్లాల నుంచి వచ్చిన శిక్షకులు(కోచ్)లు, మహిళలు విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్లో వ్యక్తి ఆత్మహత్య



**పల్నాడు జిల్లా నివాస్ న్యూస్ మార్చి 3**

దాచేపల్లి రేపల్లె నుంచి సికింద్రాబాద్ వెళ్లే ఫాస్ట్ ప్యాసింజర్ రైల్లో ఆదివారం ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం కి చెందిన రాంబాబు (43)గా గుర్తించారు. మృతుడు లారీ క్లీనర్ గా పనిచేసేవాడని తెలిసింది. సమాచారం అందిన వెంటనే నడికుడి జంక్షన్లో రైల్వే పోలీసులు 15 నిమిషాల పాటు రైలును నిలిపివేసి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# అంగన్వాడి స్టాక్ పాయింట్లు పరిశీలించిన జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్న



**గాజువాక,నివాస్ న్యూస్, మార్చి 3**

మహావిశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) 63వ వార్డులో చింతల్ లోవ కాకరలోవ జయేంద్ర కాలనీ లో ఉన్న అంగన్వాడీ లో స్టాక్ పాయింట్లను సోమవారం తన కార్యాలయంలో పరిశీలించారు. బాలింతలకు మరియు పిల్లలకు ప్రతినెల మొదటి శుక్రవారం అందజేయు పౌష్టికాహార పదార్థాల వివరాలు స్వయంగా పరిశీలించి అనంతరం అంగన్వాడీల్లో మౌలిక వసతులు పై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలింతలకు శిశువు ఎదుగుదలకు కావలసిన పౌష్టికాహార పదార్థాలన్నీ తగిన సమయంలోనే ఇచ్చి శిశువు ఎదుగుదలకు సహాయపడమని ఆయన అన్నారు. పిల్లలకు ఉన్నత విద్యలో ప్రోత్సాహకారంగా ఉంటూ మంచి విద్యను అందించాలని కోరారు.


# పోలీసుల ముందే అఘోరీ ఏం చేసిందంటే?



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 3**

ఏపీ అఘోర రాజేష్ నాథ్ఫు ఫిర్యాదు చేయడానికి తణుకు పోలీస్ స్టేషన్కు వెళ్లిన అఘోరీ అక్కడ హల్చల్ చేసింది. అఘోరీ ఫిర్యాదును స్వీకరించడానికి పోలీసులు నిరాకరించడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో పోలీసుల ముందే అఘోరీ ఆత్మహత్యాయత్నం చేసింది. ఓ క్యాన్లో పెట్రోల్ తీసుకుని ఒంటిపై పోసుకుని నిప్పంటించుకునేందుకు ప్రయత్నించింది.

# పోలీసులు చాకచక్యంతో భర్తకు దగ్గరైన భార్య బిడ్డ



**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ మార్చి 3**

ఓ కామందుడు గుంటూరు నుంచి పెళ్లయిన ఓ మహిళను తన బిడ్డను తీసుకొని భర్తకు తెలియకుండా హైదరాబాద్ వైపు వెళ్తున్న సమయంలో బోర్డర్ చెక్పోస్ట్ వద్ద అదే కారు నడుపుతున్న డ్రైవర్ చాకచక్యంగా కారులో జరుగుతున్నటువంటి కథనాలను చూసినటువంటి డ్రైవర్ దగ్గర్లో ఉన్నటువంటి ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించి చిల్లకల్లు పోలీసులకు సరెండర్ చేయడం జరిగినది. భర్తకు సమాచారం తెలిపి వారి కుటుంబ సభ్యులను మరియు తన భార్యను తీసుకొని పోతున్న వ్యక్తిని చిల్లకల్లు పోలీసులు ఎస్కార్ట్ తో గుంటూరు పంపించడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు.



**కొత్తగూడెం నియోజకవర్గం , నివాస్ న్యూస్ మార్చి 3**

1)సుజాతనగర్ మండలం, శీతంపేటబంజర గ్రామం నందు జూలూరుపాడు ఎస్ఐ రవి బావమరిది వివాహ విందు వేడుకకు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

2)కొత్తగూడెం లోని బర్మాక్యాంప్ ,13వ వార్డునందు మాజీ కౌన్సిలర్ శ్రీమతి వనచర్ల.విమల -వి.వి.ఎన్.ఎస్ స్వామి(కొండా) దంపతుల కుమారుడు చైతన్య అజయ్ వెడ్స్ శ్రీలేఖ్య నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

ఈ వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ,టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు,జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల .వెంకటరెడ్డి ,శెట్టిపల్లి.వెంకటేశ్వర్ల గారు, మాలోత్. మంగీలాల్ నాయక్, దుద్దుకూరి. మధుసూదన్ రావు,ఆర్ కె నాయుడు, లచ్చునాయక్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, కొత్తగూడెం ఓబిసి పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,సుజాతనగర్ మండల ఓబిసి అధ్యక్షులు కనకబోయిన.లక్ష్మణ్,మాజీ ఏఎంసి డైరెక్ట్ బోడా.హరి,బొబ్బల.వెంకట్ యాదవ్,రవికుమార్,యువనాయకులు విగ్నేష్,బాబు,మెంతుల కృష్ణ, ఎల్ఐసి లాలూ నాయక్, హీరాలాల్,విజయ్, గణేష్,కోటి, ఉపేందర్, శ్రీను, బాబూలాల్, మిరియాల కిరణ్ కుమార్,సాయి చందూ మరియు బందు మిత్రులు పాల్గొన్నారు.

# తల్లికి శాపంగా మారిన కొడుకు




**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ మార్చి 3**

నవమాసాలు మోసి అల్లారు ముద్దుగా పెంచుకున్న కన్న కొడుకే ఆ తల్లికి శాపంగా మారాడు. ఏ తల్లి అయినా ఇలాంటి కొడుకునా కని పెంచింది అనుకునేలా విచక్షణ మరిచి తల్లిని పొట్టనపెట్టుకున్నాడు.లి మద్యానికి బానిసై తరచూ గొడవ పడుతూ కుటుంబానికి భారం అయినా.. అన్నీ భరిస్తూ పోషిస్తూ వస్తున్న తల్లిని కిరాతకంగా పొడిచి చంపడం సంగారెడ్డి జిల్లాలో కలకలం రేపింది. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధి డివినో విల్లాస్ లో జరిగింది ఈ దారుణ ఘటన తాగుడుకు బానిస అయిన నవారు కార్తీక్ రెడ్డి (26) తల్లి రాధిక (52) పై కత్తితో దాడి చేశాడు.ఆస్తి తనపేరున రాయాలని, అడిగినంత డబ్బు ఇవ్వాలని తాగుడు మత్తులో కన్న తల్లి అని మరిచి చంపేశాడు. కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన రాధికను కుటుంబ సభ్యులు హుటాహుటిన సిటిజన్ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా రక్త స్రావం జరగడంతో చికిత్స పొందుతూ రాధిక మృతి చెందారు. మద్యానికి బానిసై ఆస్తికోసం కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడుతూ ఉండేవాడని, సోమవారం (మార్చి3) ఉదయం ఈ..దారుణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసిన యూనివర్సిటీ బృందం



**హనుమకొండ జిల్లా మార్చి 3 న్యూస్**

ఈరోజు జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఏదైతే కాకతీయ యూనివర్సిటీ కి మొట్టమొదటిసారిగా వచ్చిన సందర్భంలో యూనివర్సిటీ హాస్టల్ పరిస్థితిని గమనించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యార్థుల సౌకర్యార్థం సుమారు 20 కోట్ల రూపాయలతోని రాబోయే నెల రోజుల్లోనే బడ్జెట్లో సాంక్షన్ చేయిస్తానని మాట ఇచ్చి యూనివర్సిటీ ఉపకులపతి తో మాట్లాడుతూ ఇంకా యూనివర్సిటీ విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా హాస్టల్ రిక్వైర్మెంట్ ఏది ఉన్న వెంటనే కొటేషన్ పంపియాలని కోరడం నిజంగా గర్వకారణం గర్వపడుతున్నాం పేద విద్యార్థులపై మీకున్న నిబద్ధతపట్ల అని ధన్యవాదాలు హుస్సేన్ నాయక్ ని ఇతర రాజకీయ నాయకులు కూడా కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నామని కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్ రాజునాయక్ గుగులోత్, జాతీయ పరిశోధకులు లోక్ వినోద్ నాయక్, టి టి ఎస్ ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాలోత్ రమేష్ నాయక్, నాగరాజు తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

# హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఫీజులు చెల్లించలేదని ఇంటర్ విద్యార్థులకు హాల్టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిఐఈఓ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలు నేపథ్యం లో విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని కళాశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వడం లేదన్నారు. మరోవైపు స్కాలర్షిప్లు పూర్తిస్థాయిలో రాలేదని డబ్బులు చెల్లించాలని, డబ్బులు ఇస్తేనే హాల్ టికెట్స్ ఇస్తామనడంతో విద్యార్థులు మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ వెంటనే హాల్ టికెట్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాలలో సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించి ,పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

# ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ , ఇందిర ప్రియదర్శిని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

## దేశంలో ఏ కర్మాగారం చూసిన ఐ ఎన్ టి సి యూనియన్ నే కార్మిక పక్షాన నిలబడుతుంది జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుకొండ రామచంద్రరావు



గాజువాక, నివాస్ న్యూస్

మార్చి 3 పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం ఓ సమావేశ మందిరంలో ఆదివారం హిందుస్థాన్ షిప్ యార్డ్ ఐఎన్టియుసి గుర్తింపు పొందిన యూనియన్ మరియు ఇందిరా ప్రియదర్శిని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు వుండి మల్లేశ్వరరావు, సూర్యచంద్రరావు, తాతబాబు, సిహెచ్ బోసు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు విశిష్ట అతిథులుగా జిల్లా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి నీరుకొండ రామచంద్రరావు ప్రధాన కార్యదర్శి పైల శ్రీరామమూర్తి హాజరయ్యారు ముందుగా నాయకులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశానికి సభాఅధ్యక్షత పార్టీ ప్రధాన కార్యదర్శి కెఎంజి గణేష్ వహించారు. అనంతరం 2022 నుంచి ఇప్పటివరకు కార్మిక సంక్షేమానికి తాము ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని సేవలు చేశావో కార్మికులకు తెలియపరిచారు యూనియన్ కార్యవర్గంలో ఒక్కొక్క నాయకులు . అనంతరం ముఖ్య అతిథి జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ దేశంలో ఐఎన్టియుసికి ఉన్న బలం మరియు ట్రేడ్ యూనియన్ కి లేదని కార్మికుల యొక్క విశ్వాసాన్ని మరియు నమ్మకాన్ని ఎప్పుడో గెలుచుకుందని ఆయన అన్నారు. ఏ కర్మాగారం చూసిన ఐఎన్టియుసి యూనియన్ ముందుండి కార్మికుల సంక్షేమానికి పోరాడుతుందని ఆయన తెలిపారు. హిందుస్థాన్ షిప్ యార్డ్ లో శ్రీరామ్ మూర్తి సేవలు కార్మికులకి నైతిక భరోసా కల్పిస్తుందని ఎల్ సీరియల్ ఉద్యోగులకు కూడా మరింత ఉద్యోగ భద్రత కల్పించేందుకు ఐఎన్టియుసి నిరంతరం కృషి చేస్తూనే ఉందని ఈ విషయాన్ని కార్మికులు గమనించాలని తెలిపారు. ఇప్పటివరకు ఉద్యోగి పదవి విరమణ పొందిన అనంతరం వాళ్లకి వెండితో మెమొంటో ఇచ్చి సత్కరించే సంస్కరణ ఉందని వాళ్లతో సమానంగా ఎల్ సీరియల్ ఉద్యోగి కూడా యాజమాన్యంతో మాట్లాడి వెండి మెమొంటోతో వాళ్ళని గౌరవిస్తూ పదవి విరమణ కార్యక్రమంలో సాగు నంపుతున్నామని ఆ ఒక్క ఘనత ఐఎన్టియుసి యూనియన్ వలనే మాత్రమే సాధ్యపడిందని కొనియాడారు. స్టీల్ ప్లాంట్ కర్మాగారం పరిస్థితి అగోమ్య గోచరంగా ఉందని కేంద్ర ప్రభుత్వం నాడి చూస్తూ ఉంటే పబ్లిక్ సెక్టార్లన్నీ ప్రవేట్ సెక్టార్లుగా మారుస్తున్నారని కార్మిక వర్గం అంతా ఏకమై దీనిపై పోరాడితే గాని సాధారణ పరిస్థితులు ఏర్పడమని ఆయన అన్నారు. ఇప్పుడు పాలిస్తున్న పాలకులకు ఒక్క కర్మాగారమైన శంకుస్థాపన చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఎన్నో కర్మాగారాలు శంకుస్థాపనలకు మరియు ప్రభుత్వ సెక్టార్లుగా పురుడు పోసుకున్నాయని ఒక్క ఎన్డీఏ ప్రభుత్వంలో ఒక్క కర్మాగారం మైన ఏర్పడిందా అని అన్నారు. నేటి పాలకుల పాలసీలు అనుగుణంగా ప్రతి ప్రభుత్వ కర్మాకారాలు ప్రైవేట్ సెక్టార్లుగా మారుతున్నాయని దీనివల్ల ఉద్యోగికి ఉద్యోగ భద్రత కోల్పోతున్నాడని వచ్చే ఈ పెను ప్రమాదానికి ప్రతి కార్మిక దిగ్గజం సమాధానమువ్వాలని ఆయన కార్మికులను చైతన్యం కల్పించారు. ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు పి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో గత 25 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నామని ఐఎన్టియుసి కార్మికుల పక్షానే నిరంతరం ఉంటూ వాళ్ళకి ఇచ్చిన మాటను తూచా పాటించడం ఒక్క ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ కు మాత్రమే దక్కిందని ఆయన అన్నారు. పైల శ్రీరామ్ మూర్తి హిందూస్థాన్ షిప్ యార్డ్ లో కార్మికుల పక్షాన పక్షపాతగా వ్యవహరిస్తూ నిరంతరం వాళ్ళ సమస్యలను యాజమాన్యం వరకు చేరవేయడంలో మంచి నేర్పరని ఆయన కొనియాడారు. ఎల్ సీరియల్ ఉద్యోగుల కోసం హైదరాబాదులో ఆయన చేస్తున్న సేవలు కార్మికులకు తెలియపరిచారు. అవసరమైతే వకీల్ కి ఇచ్చే నగదును తన సొంత నిధులతో ఇస్తానని ముందు కార్మికులకు న్యాయం చేయమని అన్న ఒకే ఒక నాయకుడిని ఆయనే చూశానని ఆయన కితాబు ఇచ్చారు. మరో రెండు మూడు నెలల్లో రిటైర్ అయిపోతున్న సీనియర్ నాయకులు శ్యామల మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుంచి ఐఎన్టీయూసీ లోనే వివిధ సేవలు అందించానని ఆయన అన్నారు. సభా వేదికగా ఆయన మాట్లాడుతూ కంటతడి పెట్టారు. నేటి కార్మికుల పాలసీ కర్మాకారాల విధివిధానాల చూసి ఆయన భయాందోళన చెందారు. రెండు మూడు నెలల్లో నేను రిటైర్ అయిపోతున్నాను కానీ రేపటి భవిష్యత్తుకి ప్రైవేట్ సెక్టర్లే తప్ప పబ్లిక్ సెక్టర్లు ఉండవని ఆయన అన్నారు. స్టీల్ ప్లాంట్ పరిస్థి చూస్తూ ఉంటే అందులో పనిచేసే ఉద్యోగులకు మూడు నెలల నుంచి జీతభత్యాలు లేవని కంటి తుడుపుగా రివైవల్ బెనిఫిట్ లు అందించిన ప్లాంట్ ప్రైవేట్ పరం ఆపలేకపోతున్నారని ఆయన ఆవేదన చెందాడు. మూడు సంవత్సరాల నుంచి వాళ్ల పరిస్థితి చూస్తూ ఉంటే బాధగా ఉందని అతి త్వరలో హిందూస్తాన్ షిప్ యార్డ్ కి అలాంటి పరిస్థితి ఏర్పడుతుంది ఏమో అని ఆయన బాధపడ్డారు. కర్మాగారాలు దేశానికి ఆర్థిక వ్యవస్థకి వెన్నుముక లాంటివి అని అలాంటి వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి రావాలంటే జాతీయ వేదికగా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. రిటైర్ అయిపోతున్న నాలాంటి వారికి నష్టమేమీ లేకపోయినా చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉపాధి బాట ప్రైవేటుపరమే కానుందా అంటూ ఆయన కంటతడిపట్టి శుభా వేదికగా ఆలోచింపజేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి పైలా శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ ఇందిరా ప్రియదర్శిని సంక్షేమ సంఘం స్థాపన నుంచి కార్మికులకు ఎదురయ్యే ప్రతి సమస్యలను ఐఎన్టీయూసీ ముందుందని ఆయన తెలియపరిచారు ఐఎన్టీయూసీ హిందుస్థాన్ షిప్ యార్డ్ లో మొదట గెలుపు నుంచి ఇప్పటివరకు ఎదుర్కొన్న సవాళ్లు ఎదురైన గెలుపులు గురించి కార్మికులతో పంచుకున్నారు.గెలుపుకు కారణమైన కార్మిక దిగ్గజాలకు ఆయన అభినందనలు తెలిపారు. మేనిఫెస్టో అంశాల్లో గెలుపొందిన అనంతరం చేసిన పనులను వివరించారు. మరి ఎంతో పని ఉందని అవన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. ఎల్ సీరియల్ లో 300 మంది ఇంకా ఉద్యోగ భద్రత లేకుండా ఉన్నారని వాళ్ళకి ఆ భద్రత ఏర్పరిచే వరకు ఐఎన్టీయూసీ వాళ్ళ వెనకే ఉండి ప్రోత్సహిస్తుందని మాట ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఇంద్ర ప్రియదర్శిని కార్మికుల పిల్లలకు విద్య ప్రోత్సాహిక బహుమతులు మరియు నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఇంద్ర ప్రియదర్శిని సంక్షేమ సంఘం సభ్యులలో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తూ చెక్కులు నాయకులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

## ప్రధాని మోదీకి పిట్టా శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 3**

వరంగల్ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన వరంగల్ విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు, నిధులు మంజూరు చేసింది. ఈ కీలక నిర్ణయంపై సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా, పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

వరంగల్ అభివృద్ధికి నూతన దిశ

ఈ విమానాశ్రయం నిర్మాణం దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలకు మార్గం సుగమం చేస్తుంది. వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందేందుకు ఇది కలసి వస్తుంది. తెలంగాణలో హైదరాబాద్ తరువాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా వరంగల్ ఎదిగే అవకాశముంది.

తెలంగాణ అభివృద్ధికి రూ. 10 లక్షల కోట్లు – కేంద్రం అంకితభావం

తెలంగాణ అభివృద్ధికి రూ. 10 లక్షల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి బీజేపీ నాయకులు రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

హైకోర్టు బెంచ్‌లు న్యాయసేవలకు మరింత అందుబాటు

తెలంగాణలో వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ప్రాంతాల్లో హైకోర్టు బెంచ్‌లు ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ పిట్టా శ్రీనివాసరెడ్డి వినతిపత్రం పంపారు.

అలాగే, రాష్ట్రంలోని 23 జిల్లాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న జిల్లా కోర్టులను కేంద్ర సహకారంతో నూతన భవనాల్లో ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు విజ్ఞప్తి చేశారు.

ట్రైబల్ సెంట్రల్ యూనివర్శిటీ – తక్షణమే నిర్మాణం చేపట్టాలి

తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం రూ. 1,000 కోట్ల నిధులతో మంజూరు చేసిన ట్రైబల్ సెంట్రల్ యూనివర్శిటీ నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలను కల్పించేందుకు ఇది కీలకమని తెలిపారు.

సమగ్ర అభివృద్ధి దిశగా వరంగల్

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వరంగల్ విమానాశ్రయం, న్యాయసౌకర్యాల పెంపు, విద్యారంగ అభివృద్ధి వంటి నిర్ణయాలు రాష్ట్రాన్ని కొత్త దిశగా నడిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా అమలు చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# భార్యను ముక్కలుగా నరికి కుక్కర్‌లో ఉడికించిన మీర్ పేట్ గురుమూర్తి ఘటన

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 3**

వెలుగుచూసిన నెలల వ్యవధిలోనే మరో దారుణం జరిగింది. భార్యను హత్య చేసి, గుండె పోటు కథ అల్లిన భర్త ఉదంతం హైదరాబాద్?లోని చాదర్?ఘాట్ పరిధిలో వెలుగుచూసింది. ఈ..ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే ఓల్డ్ మలకపేట జమున టవర్స్?లోలిసింగం శిరీష, వినయ్ కుమార్ అనే దంపతులు నివాసం ఉంటున్నారు. శిరీష స్వగ్రామం శ్రీశైలం సమీపంలోని దోమలపేట. శిరీష జమున టవర్స్?లోని తన నివాసంలో ఆదివారం అనుమానాస్పద స్థితిలో చనిపోయింది. గుండెపోటు అని శిరీష తల్లిదండ్రులకు కాల్ చేసి ఆమె భర్త వినయ్ సమాచారం ఇచ్చాడు. శిరీష కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరకముందే ఆమె మృతదేహాన్ని సొంత గ్రామం శ్రీశైలం సమీపంలోని దోమల పెంటకు అంబులెన్సులో తరలిస్తుండగా పోలీసులు సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించి మృతదేహన్ని స్వాధీనం చేసుకున్నారు. లిమృతదేహంపై గాయాలు ఉండటంతో కొట్టి చంపి.. గుండెపోటుగా చెబుతున్నారనిశిరీష భర్త గుండెపోటు కథ అల్లాడని చాదర్ ఘాట్ పోలీసులకు శిరీష కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. తన కూతురును అన్యాయంగా




పొట్టనబెట్టుకున్నాడని శిరీష కుటుంబం కన్నీరుమున్నీరైంది. ఈ ఘటనతో ఓల్డ్ మలకపేటలోని జమున టవర్స్? ఉలిక్కిపడింది.

# వచ్చేస్తోంది బట్టలు ఉతికి ఇస్త్రీ చేసే రోబో

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 3ప్రపంచాన్ని ఏఐ కుగ్రామంగా మార్చేస్తోంది. తాజాగా ఏఐ ఆధారిత రోబోను పరిచయం చేశారు. ఈ రోబోలో ప్రత్యేకత ఏంటి అంటే. ఈ రోబో బట్టలని ఉతికేస్తుందట. ఏఐ అల్గారిథంతో తయారు చేసిన ఈ రోబో ఎలాంటి బట్టల మురికినైనా, చేతితో రుద్ది రుద్ది పోగొడుతుంది. ఉతకడమే కాదు ఈ రోబో బట్టలను ఆరేస్తుంది కూడా. ఆరేసిన బట్టలను మడతపెడుతుంది. ఆర్డర్ ఇస్తే ఇస్త్రీ కూడా చేసేస్తుంది. త్వరలోనే మార్కెట్లోకి వచ్చేస్తుందట ఈ రోబో.



# చంద్రశేఖర్ ఆజాద్ ఎంపీ కాన్వాయ్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి భీమ్ ఆర్మీ

**నివాస్ న్యూస్**

నారాయణఖేడ్ భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం మాట్లాడుతూ "ఇది కేవలం చంద్రశేఖర్ ఆజాద్ గారి పై దాడి కాదు రాజ్యాంగంపై దాడి. ప్రజాస్వామ్యంపై దాడి. దళితుల గొంతు నొక్కే కుట్ర!" ఉత్తరప్రదేశ్‌లోని మథుర జిల్లాలో భీమ్ ఆర్మీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ గారి కాన్వాయ్‌పై జరిగిన రాళ్ల దాడిని భీమ్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం భీమ్ ఆర్మీ ఉమా సింగ్ శాఖ తీవ్రంగా ఖండించిరు.ఇది యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ వైఫల్యాన్ని, బీజేపీ పాలనలో కులవివక్ష ఇంకా బలంగా ఉందని నిరూపించే ఘటనగా వనం మహేందర్ వ్యాఖ్యానించారు.

"పోలీసుల ముందు నేరస్తుల దాడి – ఇది ఎవరి ప్రోత్సాహం?"

ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ గారి రాక గురించి ముందే సమాచారం ఉన్నప్పుడు, ఆయన కాన్వాయ్‌పై దాడి జరగడమేంటి?

పోలీసుల సమక్షంలోనే దాడి జరిగితే, నేరస్తులకు ప్రభుత్వ మద్దతు ఉందని అర్థం చేసుకోవాలా?

ఇంతకు ముందు కూడా చంద్రశేఖర్ ఆజాద్ గారి పై కాల్పులు జరిగాయి. అయినప్పటికీ భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం యూపీ ప్రభుత్వ వైఫల్యమా, లేక కుట్రనా?

దాడి చేసినవారి సంఖ్య తక్కువగానే ఉన్నా, వారు పూర్తిగా ప్రణాళికాబద్ధంగా సిద్ధమైనట్టు కనిపిస్తోంది. వెనుక పెద్ద కుట్ర లేదని ఎలా నమ్మాలి?

"ఉత్తరప్రదేశ్‌లో దళితులపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వం మౌనంగా ఉ ఒడటమే వీటికి ప్రోత్సాహం."

"భీమ్ ఆర్మీ దీన్ని ఊరుకోదు. రాజ్యాంగాన్ని గౌరవించే దేశం కావాలని పోరాడుతుంది."

"ఇప్పటివరకు మేము న్యాయబద్ధంగా ప్రశ్నించాం. కానీ, ప్రభుత్వం నేరస్థులకు రక్షణ కల్పిస్తూ, రాజ్యాంగాన్ని కాలరాస్తే, మేము పోరాటానికి వెనకడుగు వేయము."

భీమ్ ఆర్మీ డిమాండ్లు – తక్షణ చర్యలు తీసుకోవాలి.

దాడికి పాల్పడిన నిందితులపై సీబీఐ విచారణ జరిపించి, వారిని కఠినంగా



శిక్షించాలి.

గౌరవ ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ గారి కి అత్యున్నత భద్రత కల్పించాలి, అలాగే బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలి.

కుల అణచివేతపై యోగి ప్రభుత్వం మౌనం వీడి, నేరస్తులను తక్షణమే అరెస్ట్ చేయాలి.

"ఇకపై మేము సహించం – న్యాయం కోసం పోరాటమే మార్గం" ఎంచుకుంటాం :-భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్

"బహుజన సమాజాన్ని భయపెట్టాలని చూస్తే, తగిన గుణపాఠం చెబుతాం!"

"కులవివక్షను ప్రోత్సహించే పాలకుల దౌర్జన్యంపై దేశవ్యాప్త ఉద్యమానికి భీమ్ ఆర్మీ సిద్ధంగా ఉంది!"

"బీజేపీ దళిత వ్యతిరేక విధానాలను తక్షణమే నిలిపివేయాలి,లేకపోతే ప్రజలు దీని సమాధానం గట్టిగా చెబుతారు!" "జై భీమ్! జై రాజ్యాంగం!"

# ఉప ముఖ్యమంత్రిని కలిసినపిఠాపురం మాజీ ఎం ఎల్ ఎ ఉపముఖ్యమంత్రి



**మంగళగిరి నివాస్ న్యూస్ మార్చి 3**

మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేనలో పెండెం దొరబాబు చేరికకు లైన్ క్లియర్ అయినట్లు సమాచారం.

# మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ని పరామర్శించిన నీలం మధు



పటాన్ చేరు: మార్చ్ 3 (నివాస న్యూస్ ప్రతినిధి) గుండెకు సంబంధించిన సమస్యతో శస్త్ర చికిత్స చేసుకున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పరామర్శించారు.

సోమవారం ఉదయం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో మదన్ రెడ్డి ని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన మదన్ రెడ్డి ఆ ప్రజల ఆశీస్సులతో పాటు ఆ భగవంతుడి కృపా కటాక్షాలతో తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ బంజారా అధ్యక్షులు నాయక్ వి యన్ నాయక్ బృందం మరియు జర్నలిస్ట్





**హనుమకొండ జిల్లా మార్చి 3 న్యూస్**

ఈ రోజు డీమార్ట్ ఎదురుగా అశ్వంత భవన్ లో బ్యాంక్ ఉద్యోగి గుగులోత్ శాంతాబాయి హనుమ నాయక్ కుమారుడు వివాహానికి హాజరైన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్, మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్ నాయక్, గిరిజన సంఘాల ఐక్యవేదిక సమన్వయకర్త జాటోత్ కిషన్ నాయక్ , ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అజ్మీర శ్రీరామ్ నాయక్ ఏ ఆర్ నాయక్,ఆర్పిత లక్ష్మణ్ నాయక్, ట్రైబల్ వర్కింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్, రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా రాజు నాయక్, సీనియర్ జర్నలిస్ట్ భూక్యా శ్రావణ్ నాయక్, జై సేవాలాల్ టీవీ సీ ఈ వో సునీత, ఏవో మంగ్యా నాయక్, పాడియా గాంగు నాయక్, బిజెపి నాయకులు రాజు నాయక్, మోహన్ నాయక్, తిరుపతి రమేష్ నాయక్ తదితరులు పాల్గొని నవ వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు

# పరీక్షల సమయంలో సమయపాలన పాటించాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : పరీక్షల సమయంలో సమయపాలన పాటించడం,సానుకూల దృక్పథంతో మెలగడం అత్యంత అవసరం అని వీకేడీవీఎస్ రాజు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెలుగోటి శేషు బాబు అన్నారు. సోమవారం నవతెలంగాణ తో వారు మాట్లాడుతూ మా కళాశాల నుండి ఈ ఏడాది ప్రథమ సంవత్సరం 323,ద్వితీయ సంవత్సరం 325,వృత్తి విద్యా కోర్స్ లో మొదటి సంవత్సరం 31,రెండో సంవత్సరం 19 మొత్తం 698 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ నెల 5 నుండి 25 వరకు జరగబోయే ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న తమ కళాశాల విద్యార్థులతో పాటు ఈ కళాశాల లోని పరీక్షా కేంద్రం పరీక్షలు వ్రాయ నున్న విద్యార్థులకు వారు పలు



సూచనలు చేశారు. పరీక్షార్థులు సానుకూల దృక్పథం తో హాజరు అయితే ఎటువంటి వత్తిడి ఉండదన్నారు.కళాశాల లో రాసే పరీక్షల మాదిరే ఇవికూడా ఉంటాయి కానీ సెంటర్ మార్పు ఉంటుంది అనే ఆలోచన తో ఉండాలి అని తెలిపారు.సమయపాలన పాటించి అనవసర ఆందోళన లేకుండా చూసుకోవాలని అన్నారు.సాధ్యమైనంత వరకు సాత్విక ఆహారం తీసుకోవాలని,పరీక్ష లకు ఇంటినుండి బయలు దేరేటప్పుడు అవసరమైన ఫ్యాడ్,పెన్నులు,పెన్సిల్,హాల్ టికెట్ తీసుకు వెళ్ళాలి అన్నారు.సమయాన్ని వృథా చేయకుండా ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివి సమాధానాలు వ్రాయాలని సూచించారు. ఇంటివద్ద కూడా సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళిక ప్రకారం చదవాలి కోరారు.

# దేశానికి మతోన్మాదం, స్వదేశీ వ్యాపారులతో పొంచి ఉన్న ప్రమాదం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : గతంలో 77 ఏళ్ళ క్రితం దేశీయ రాజులు, సంస్థానాధీశులు స్వార్ధానికి బలైన భారతీయ సమాజాన్ని బ్రిటీష్ (విదేశీ) వ్యాపారులు కొల్లగొట్టి పేదరికం, అజ్ఞానం లోకి నెట్టి వందలు ఏళ్ళు భారతీయులను బానిసలుగా తెల్ల వాళ్ళు పీడించి నట్లే భవిష్యత్తులో మతతత్వ, ఫాసిస్ట్ స్వపాలకుల కనుసన్నుల్లో మతోన్మాదం, స్వదేశీ పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థలతో దేశానికి ప్రమాదం పొంచి ఉందని, దీని ఎదుర్కోవడానికి 90 శాతంగా ఉన్న సామాన్య, సాదారణ, మధ్యతరగతి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సీపీఐ(ఎం) అశ్వారావుపేట మండల కమిటీ ఆద్వర్యంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి నాయుడు అద్యక్షతన సోమవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన అశ్వారావుపేట %-% దమ్మపేట మండలాల మండల కమిటీలు, శాఖా కార్యదర్శుల ఉమ్మడి సమావేశానికి మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరు అయి మాట్లాడారు. సర్వసత్తాక లౌకిక రాజ్యంగా విరాజిల్లుతున్న భారత దేశాన్ని ఫాసిస్ట్ నైజాంలో పాలన చేస్తున్న భారతీయ జనతా పార్టీ పాలనలో ఈ దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చాలనే కుతంత్రం జరుగుతుందని ఎద్దేవా చేసారు. ఈ దేశానికి తక్షణం మతోన్మాదం, కార్పోరేటీకరణ అనే రెండు ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు. మత విశ్వాసాలతో ఉన్న అత్యధిక ప్రజానీకాన్ని గౌరవిస్తూనే మతాలకతీతంగా ఆయా మతాలలోని ఉన్మాదాన్ని ఎండ గట్టడమే సీపీఐ(ఎం) తక్షణ కర్తవ్యం అన్నారు. ప్రస్తుతం మోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రూ.50 లక్షల 26 వేల కోట్లు కార్పోరేట్ కంపెనీలకు రాయితీలు ప్రకటించారని, కేంద్రం ప్రభుత్వం పాలనా విధానం కాకులను కొట్టి గ్రద్దలుకు పెట్టిన ఉందని ఎద్దేవా చేసారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాల అమలులో పూర్తిగా విఫలం అయిందని,ప్రజల్లో ని ఈ వ్యతిరేకతను వెలికి తీసి, పేదలను, లబ్ధిదారులను




సమీకరించి, స్థానిక సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేస్తాం అని అన్నారు. నిరసనలు, ఆందోళనలు, వినతి పత్రాలు అందించడం, ఇలా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయిలో దఫదఫాలుగా పోరాటాలు చేపడతామని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ నిధులను మురిగి పోకుండా ఖర్చు చేయాలని, ప్రతీ నిరుపేదలకు కూలీకి పని కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, మోరంపుడి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సోడెం ప్రసాద్, నాయకురాలు తగరం నిర్మల, మడకం గోవిందు, మడిపల్లి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైజ్ఞానిక పరిజ్ఞానం ఎంతో అవసరం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** రాయపోల్ : విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే వైజ్ఞానిక పరిజ్ఞానం ఎంతో అవసరమని మహాత్మ జ్యోతిబాపూలే గురుకులబాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ స్వప్న, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోలు ప్రధాన ఉపాధ్యాయులు ఎంనాగరాజుఅన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం లింగరాజు పల్లి ఎంజేపీ గురుకుల పాఠశాలలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు లాబరేటరీ సందర్శన చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ ప్రోగ్రాంలో భాగంగా సైన్స్ ఎక్స్పోజర్ విజిట్ ను దౌల్తాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించడం జరిగిందన్నారు.

# 'టీవీలు బద్దలైపోతాయి' – డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి లోకేశ్ సమాధానం

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణం, డీఎస్సీపై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. టీవీలు బద్దలైపోతాయంటూ అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అసెంబ్లీలో మెగా డీఎస్సీపై ప్రశ్న సంధించి వైఎస్సార్సీపీ సభ్యులు సభకు హాజరుకానప్పటికీ, వారికి సమాధానం ఇస్తానని మంత్రి లోకేశ్ డిప్యూటీ స్పీకర్?ను కోరారు.



టీవీలో అయినా సభ్యులు సమాధానం చూసుకుంటారని డిప్యూటీ స్పీకర్ అనగా, అలా చేస్తే టీవీలు బద్దలైపోతాయంటూ లోకేశ్ ఛలోక్తులు విసిరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణం, డీఎస్సీలపై సభ్యుల ప్రశ్నలకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి త్వరలోనే ప్రకటన విడుదల చేస్తున్నామని నారా లోకేశ్ వెల్లడించారు.

రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీలను పూర్తిచేయాలంటే 3 వేల కోట్లు ఖర్చు అవుతుందని, మనబడి మన భవిష్యత్తు నినాదంతో ఉపాధి హామీ కింద దశల వారీగా వాటిని నిర్మిస్తామని చెప్పారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే క్యాంపెయిన్ ఈ ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని కాలేజీలకు, పాఠశాలల్లో ఈగల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేరెంట్ టీచర్ మీటింగ్లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌళిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నట్లు వెల్లడించారు.

గత ప్రభుత్వంలో 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేసారని, దీంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని విమర్శించారు. దీనికి ఓ ప్రత్యామ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించామని తెలిపారు. 117 జీవోకు ప్రత్యామ్నాయంగా తీసుకువచ్చే జీవో ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతామని స్పష్టం చేశారు. నాడు నేడుపై ఆరోపణలు వచ్చాయని, నాణ్యత లేదనే ఫిర్యాదులు ఉన్నాయని వాటిపై రిపోర్టు తీసుకుని చర్యలు తీసుకుంటామన్నారు.

రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాలల వద్ద సీసీ టీవీలు, లైటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. లెర్నింగ్ ఎక్సలెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దామని పిలుపునిచ్చారు.

విద్యావ్యవస్థపై ఎమ్మెల్యేలతో భేటీ: మరోవైపు ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ సాయంత్రం మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించనున్నారు. జీఓ 117 ఉపసంహరణ, విద్యా వ్యవస్థలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తీసుకొస్తున్న సంస్కరణలపై సభ్యుల అభిప్రాయాలు తీసుకోనున్నారు. విద్యా వ్యవస్థ ప్రక్షాళన దిశగా లోకేశ్ కీలక అడుగులు వేస్తున్నారు.

# ఈ పని చేస్తే.. ప్రభుత్వ పథకాలు ఫట్

అమరావతి,నివాస్‌న్యూస్ ప్రతినిధి గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణ, వినియోగాన్ని అరికట్టేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఉక్కు పాదం మోపింది. అలాంటి వేళ.. వీటిని కట్టడి చేసేందుకు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొనేందుకు సమాయత్తమైంది. గంజాయి, డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందుతోన్న సంక్షేమ పథకాలను కట్ చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తోందని తెలుస్తోంది. ఈ తరహా కఠిన చర్యలు తీసుకుంటే కానీ.. డ్రగ్స్, గంజాయి వినియోగం, అక్రమ రవాణాను నిరోధించ వచ్చనే అభిప్రాయం కూటమిలోని వివిధ పార్టీల నేతల్లో వ్యక్తమైంది. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి వారు సూచించినట్లు సమాచారం.




ఈ నేపథ్యంలో వారి అభిప్రాయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోంది. దాంతో కుటుంబంలో ఎవరైనా మాదక ద్రవ్యాల కేసులో పట్టుబడితే.. ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ పథకాలు నిలిపి వేయాలనే ఓ నిర్ణయానికి ప్రభుత్వం రానుంది. అయితే ఈ ప్రతిపాదనలు రానున్న కేబినెట్ సమావేశంలో ముందుకు వచ్చే అవకాశాలున్నాయనే చర్చ సాగుతోంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో వీటిని ఆమోదించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసే దిశగా అధికారులు సమాయత్తమవుతోన్నట్లు తెలుస్తోంది.

గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో గంజాయి సాగు, అక్రమ రవాణా, డ్రగ్స్ వినియోగం పెచ్చురిల్లింది. ముఖ్యంగా కళాశాలు, పాఠశాల్లోని విద్యార్థులు సైతం వీటి వినియోగిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే..దేశంలో ఎక్కడ ఇవి పట్టుబడినా.. వాటి మూలాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్లు వార్త కథనాలు సైతం వెల్లువెత్తాయి. అలాంటి వేళ.. తమ బిడ్డల భవిష్యత్తుపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా గంజాయి చాకెట్లు సైతం దుకాణాల్లో లభ్యమవుతోన్న పరిస్థితులు నెలకొన్నాయి. అయితే గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో.. డ్రగ్స్, గంజాయి వినియోగం, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపింది. అంతేకాదు విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో వందల ఎకరాల్లో అక్రమంగా సాగవుతోన్న గంజాయి పంటను సైతం పోలీసులు ధ్వంసం చేశారు.

మరోవైపు సోమవారం ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయం.. గంజాయి అరికట్టడంపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గంజాయి రవాణాపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని తెలిపారు. ఈగల్ టీమ్స్ సైతం రాష్ట్రంలో గంజాయి అక్రమరవాణాపై దృష్టి సారించాయని వివరించారు.

గంజాయికి విద్యార్థులు బానిసలు కాకుండా ఉండేందుకు కఠినమైన చర్యలు చేపడుతున్నామని ఆమె స్పష్టం చేశారు. అయితే డ్రై లిక్విడ్ రూపంలో గంజాయి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 100 ఎకరాల్లో గంజాయి సాగవుతోందని హోంమంత్రి వంగలపూడి అనిత వివరించారు.

# కాలనీలు కాదు ఊళ్లు కడతామన్నారు – కట్టేస్తే 'రూ.500 కోట్లు బొక్కేశారు'

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి జగనన్న హౌసింగ్ కాలనీలకు విద్యుత్ పనులు, మెటీరియల్ ధరల విషయంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు విస్తుగొలుపుతోంది. కరెంట్ కనెక్షన్లు కల్పించే పనుల్లోనే రూ.500 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగమైనట్లు అధికారులు అంచనా వేశారు. మూడు డిస్కంలు ఒకే ధరకు సామగ్రి కొనలేదు. గుత్తేదారులకు పనుల కేటాయింపులోనూ ఒక పద్ధతి పాటించలేదు. కాంట్రాక్టర్లు, అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు.



విద్యుత్ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు డిస్కంలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి సుమారు రూ.3000ల కోట్లు అప్పుగా తెచ్చాయి. ఎవరూ నివసించని కాలనీలకు కరెంట్ కనెక్షన్లు ఇచ్చారు. సరైన రోడ్లు కూడా లేని లేఅవుట్లలో వీధిదీపాలు ఏర్పాటు చేశారు. కాలనీల్లో ఎవరూ లేకపోవడంతో విద్యుత్ తీగలు, వీధిదీపాలు చోరీ అవుతున్నాయి.

కేంద్ర విద్యుత్ పంపిణీ సంస్థ–సీపీడీసీఎల్ పరిధిలోని ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధి కాలనీల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పనకు అప్పటి సీఎండీ 9 దఫాలుగా టెండర్లు పిలిచారు. కొద్దిరోజుల వ్యవధిలోనే ఈ టెండర్లను పిలిచినా మెటీరియల్ ధరల్లో భారీ వ్యత్యాసం ఉంది. 9.1 మీటర్ల సిమెంట్ స్తంభాలకు కనిష్ఠంగా రూ. 7355, గరిష్ఠంగా రూ.15,455 చొప్పున కోట్ చేశారు. 8 మీటర్ల సిమెంట్ స్తంభాలకు కనిష్ఠంగా రూ.4600, గరిష్ఠంగా రూ.6851గా పేర్కొన్నారు.

100 ఎంఎం ట్రిపుల్–ఎ కండక్టర్ కిలోమీటరుకు ఒక టెండర్లో రూ.54,300 కోట్ చేయగా మరోదాంట్లో ఏకంగా రూ.1,11,800 ధర కోట్ చేశారు. 55 స్క్వేర్ ఎంఎం ట్రిపుల్–ఎ కండక్టర్ కిలోమీటరుకు ఒకదాంట్లో రూ.31,479 కోట్ చేయగా ఇంకోదాంట్లో రూ.68,597. ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మె నిర్మాణానికి ఒకసారి రూ.6142 కోట్ చేస్తే, మరో టెండర్లో ఏకంగా రూ.41,490. 11 కేవీ హార్న్ గ్యాప్ ఫ్యూజ్ కోసం ఒక టెండర్లో కనిష్ఠంగా రూ.2382 కోట్ చేయగా, మరో టెండర్లో ఏకంగా రూ.12,948గా పేర్కొన్నారు.

ఇలా చాలా అంశాలకు సంబంధించి మెటీరియల్ ధరలను పెంచి చెల్లించడంతో లేబర్ పనులు పూర్తిచేయకుండానే గుత్తేదారులకు భారీ లబ్ధి చేకూరింది. అంచనా విలువ కంటే 15 నుంచి 23 శాతం అధిక ధరలకు వారు పనులు దక్కించుకున్నారు. సీపీడీసీఎల్ పరిధిలో 2769 లేఅవుట్లలో రూ.770 కోట్లకు గుత్తేదారులతో డిస్కం ఒప్పందాలు కుదుర్చుకుంది. వారికి అదనంగా ప్యాకేజీలను కేటాయించడంతో తుది అగ్రిమెంట్ విలువ రూ.1052 కోట్లకు పెరిగింది.

ఏపీఈఆర్సీ మాత్రం 9.1 మీటర్ల సిమెంట్ స్తంభానికి రూ.3292, 8 మీటర్ల స్తంభానికి రూ.2180 చొప్పున మాత్రమే ప్రతిపాదించింది. జేహెచ్సీ ప్రాజెక్టులో సీపీడీసీఎల్ ప్రతిపాదించిన ధరలకు కమిషన్ ఖరారు చేసిన రేట్లకు పొంతన లేదు. దీన్ని బట్టి ప్రాజెక్టులో అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో తెలుస్తుంది. ఎస్పీడీసీఎల్ పరిధిలో జేహెచ్సీ లేఅవుట్లలో విద్యుత్ మౌలిక సదుపాయాల కోసం సామగ్రి సరఫరా, ఎరక్షన్ ఛార్జీల కింద కాంట్రాక్టర్లకు రూ.321.95 కోట్లను డిస్కం చెల్లించింది.

ఈపీడీసీఎల్ పరిధిలో : కాలనీలకు కరెంట్ మౌలిక వసతుల కోసం 16 సబ్‌స్టేషన్లను రూ.27.41 కోట్లతో ప్రతిపాదించగా వాటిలో 15 పూర్తయ్యాయి. డిస్కం పరిధిలో 427 కాలనీల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలు పనులు పూర్తిచేసినా ఇళ్ల నిర్మాణం పూర్తికాకపోవడంతో ఒక్క కనెక్షన్ కూడా మంజూరు చేయలేదు. ఈపీడీసీఎల్ పరిధిలో 3942 కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1,29,122 కరెంట్ స్తంభాలను వినియోగించినట్లు లెక్కలు చూపింది. 6616 పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు, 33 కేవీ సబ్‌స్టేషన్లు 55 నిర్మించినట్లు పేర్కొంది. అన్ని కాలనీల్లో పనులు పూర్తిచేసినట్లు డిస్కం రికార్డుల్లో ఉంది.

# పోసానికి గుండె దడదడ – జైలు గోడల్లో కటకట

**వీడని శ్రీకృష్ణజన్మస్థానం**
**ఇప్పటికి 17 కేసులు పలకరింత**
**మూడు జిల్లాల పోలీసులు పడిగాపులు**
**తాజాగా పల్నాడుకు అప్పగింత**
**ఆ తరువాత అనంత.. అల్లూరి జిల్లాలు రెడీ**
**ఇంతకీ విముక్తి ఎప్పుడో.. హరి హరా వీరమల్లూ**

**కళాకారుడికి అభినందనలు ప్రాణం. ఈ ఊపిరి నిలిపినోళ్లే దేవుళ్లు. వాళ్లే అభిమానులు. అంతే కాదు సహకళకారుల కాళ్లకు మొక్కే గుణాన్నీనేర్పుతాయి. కానీ ఈ అభినందనలే అహంభావానికి పునాది వేస్తాయి. ఇంకేముందీ ఆత్మాభిమానం రగులుతుంది. అతివిశ్వాసం స్వైర విహారం చేస్తుంది. సభ్యతను చంపేస్తుంది. అసభ్య పదజాలమే కవిత్వంగా పరిఢవిల్లి..కడకు ఆ కళాకారుల్ని సభ్య సమాజానికి దూరం చేస్తుంది. అవును మేటి పదాలతో తన మాటల గారడీతో సినీ డైలాగ్ రచయితగా ఖ్యాతి సాధించిన పోసాని కృష్ణమురళి ప్రస్తుతం.. ఏపీ జైళ్లల్లో కుమిలిపోక తప్పటం లేదు. 17 కేసుల్లో చిక్కుకున్నారు. ఒక కోర్టు బెయిల్ ఇస్తే.. మరో కోర్టు అరెస్టు వారెంటు ఇచ్చే పరిస్థితి. ఇదీ సరే .. మేమే ముందు పీటీ వారెంట్ తెచ్చాం. మాకే అప్పగించండి, అని ఏపీలోని వివిధ జిల్లాల పోలీసులు జైళ్ల ముందు క్యూ కడుతున్న వైనం .. ప్రస్తుతం పోసాని కళ్లల్లో నీళ్లు గుక్క తిప్పుకోవటం లేదు. అయ్యో హాస్యశ్రీ.. లవ్ యూ రాజా అంటూ అభిమానులు మదన పడుతున్న తీరు ఇది.**



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి టాలీవుడ్ మాటల మాంత్రికుడు.. సహజ నటుడు.. దర్శకుడు.. సినీ నిర్మాత పోసాని కృష్ణ మురళీ పొలిటికల్ గేమ్లో సెల్ఫ్ గోల్ చేసుకున్నారు. మితిమీరిన వాక్ స్వాతంత్ర్యం నోటి దూల ఖ్యాతిని అంటగట్టింది. ఆయన సంధించిన వాక్బాణాలు రివర్స్ గేర్లో ఆయన్నే కృష్ణజన్మస్థానానికి దారిచూపగా.. ఇక జైలులో పోసాని మురళీగానం గతి తప్పింది. హిందోళరాగంలో అందరినీ ఆకట్టుకున్న మెంటల్ కృష్ణ ప్రస్తుతం రాజంపేట జైలులో తోడి రాగంలో కుమిలిపోతున్నాడు. ఈ సంగతి సరే.. ఏపీలోని నరసరావుపేట, అల్లూరి జిల్లా, అనంతపురం జిల్లా పోలీసులు .. పీటీ వారెంట్లతో రాజంపేట జైలు అధికారుల ఎదుట ప్రత్యక్షమై.. తమకే తొలుత లవ్ రాజాను అప్పగించాలని మొరాయించిన హాస్య సన్నివేశం కాస్త.. సీరియస్ సీన్గా మారింది. ఔను మీడియా రంగ స్థలంలో పోసాని కృష్ణ పండించిన నోటి దూల పంచాగం వికటించింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, ఇక జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితాలపై చెలరేగిన పోసాని కృష్ణ చివరకు ఆయా నాయకుల కుటుంబ సభ్యులను ఏకిపారేశారు.

అయ్యో .. ఇక శ్రీ కృష్ణజన్మస్థానమే..

మళ్లీ ఏపీలో వైసీపీ అధికారంలోకి వస్తుందనే ప్రగాఢ అతివిశ్వాసంతో వికటాట్టహాసం చేశారు. ఆ పార్టీని జనం తూర్పారబట్టటంతో.. అసలు నిజం గ్రహించి..రాజకీయ సన్యాసాన్ని ప్రకటించినా.. పోసానికి అసలు కష్టాలు తప్పలేదు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పోలీసులు తొలుత పోసానిని హైదరాబాద్లో అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోసాని తన సహజ ఆత్మగౌరవాన్ని ప్రదర్శించారు. పోలీసులపై వ్యంగ్య భాణాలు సంధించారు. ఇంకేముందీ ఆయనకు పోలీసులు జైలు గోడల అనుభవాన్ని ప్రసాదించారు. కనీసం రెండు రోజులు జైలు నిద్రకు చాన్స్ ఇచ్చారు. ఆ తరువాత మళ్లీ సినీ ఫక్కీలో అనారోగ్యం డ్రామాను తెరమీదకు తీసుకువస్తే వికటించింది. సోమవారం కోర్టులో బెయిల్పై విచారణ జరుగుతుంది, ఎట్టకేలకు బెయిల్ వస్తుందని ఆశపడిన పోసాని కలను ఏపీ పోలీసులు భగ్నం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులు క్రైమ్ నెంబర్ 142/2024 ప్రకారం 153, 504, 67 సెక్షన్ల కింద పోసాని కృష్ణ మురళీపై కేసు నమోదు చేశారు. తమ కస్టడీకి అప్పగించాలని కోర్టును ఆశ్రయించి పీటీ వారెంటుతో రాజంపేట జైలుకు వచ్చారు. అంతలోనే అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతపురం రూరల్ పోలీసులు కూడా చేరుకున్నారు. తమ స్టేషన్లలోనూ పోసాని కేసులు నమోదు చేసిన విషయాన్ని వివరించారు. తొలుత తాము వచ్చామని, తమకే పోసాని కృష్ణను అప్పగించాలని నరసరావు పేట పోలీసులు అభ్యర్థించారు. ఇక చేసేది లేక.. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోసాని కృష్ణను నరసరావుపేట పోలీసులకు అప్పగించే సమయంలో.. మరో ట్విస్ట్ తెరమీదకు వచ్చింది. మళ్లీ తనకు గుండె నొప్పి అంటూ పోసాని కృష్ణ గావుకేక పెట్టారు. ఈ సారి ఆయనను జైలు అధికారులు ఆసుపత్రికి తరలించలేదు. రాజంపేట ఆసుపత్రి డాక్టర్లే జైలుకు వచ్చారు. అంతా నార్మల్ అంటూ వెళ్లిపోగా.. ఇక పోసాని కృష్ణ పల్నాడు పోలీసులతో వెళ్లక తప్పలేదు.

అభిమానుల తిట్ల దండకం..

ఎందుకొచ్చిన రాజకీయాలు .. హాయిగా మాటలు రాసుకుని సినిమాలు తీస్తే సరిపోయేదని పోసాని అభిమానులు చిటపటలాడుతున్నారు. ప్రజారాజ్యం పార్టీలో చేరి చిలకలూరి పేటలో పోటీ చేసినప్పుడు ప్రజాస్వామ్యంలో ధన స్వామ్యం తగదని .. నోట్లతో ఓట్లు కొనేది లేదని వాదిస్తే.. జనం ఓడించిన విషయాన్ని అభిమానులు గుర్తు చేస్తున్నారు. ఆ రోజే రాజకీయాలు వద్దనుకుంటే బాగుండేదని, 150 సినిమాలకు మాటలు రాసి.. నటుడిగా, దర్శకుడిగా టాలీవుడ్ ను ఏలిన కృష్ణకు రాజకీయమే మెంటల్ తెప్పించిందని అభిమాన జనం వాపోతున్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఏపీ స్టేట్ ఫిల్మ్ అండ్ థియేటర్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా క్యాబినేట్ ర్యాంకు పదవి దక్కటంతో.. ప్రత్యర్థులను హీనాతి హీనంగా తిట్టగలిగిన మాటల మాంత్రికుడి పాత్ర పోషించి.. కడకు తన సినీ కెరీర్ ను ధ్వంసం చేసుకున్నారని పోసాని కృష్ణపై అభిమానులు తిట్లదండకం అందుకోవటం విశేషం.

# ఏపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇక నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.




గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతోపాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు.

అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు.

కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామన్నారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

# వల్లభనేని వంశీకి ఈనెల 17 వరకు రిమాండ్

విజయవాడ : నివాస్ న్యూస్ ప్రతినిధి టిడిపి కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి దాడి చేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం విజయవాడ సబ్‌జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రిమాండ్‌ను కోర్టు ఈ నెల 17 వరకు పొడిగించింది. ఈ కేసులో సీఐడీ పోలీసులు పీటీ వారెంటును దాఖలు చేశారు. ఇదే కేసులో జైలు నుంచి వంశీని వర్చువల్‌గా కోర్టులో ప్రవేశపెట్టారు. ఆయన గత నెల 11వ తేదీన హైదరాబాద్‌లో అరెస్టు అయ్యారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ ఏ71 గా ఉన్న విషయం తెలిసిందే.

# అమీన్‌పూర్ మున్సిపాలిటీ వందనపురి కాలనీలో ఆత్మీయ సన్మాన సభ

## -5 ఏళ్లప్రజా సేవకు గౌరవ సూచకంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్, లావణ్య శశిధర్ రెడ్డిలకు ఘన సన్మానం





అమీన్‌పూర్: మార్చ్ 3 (నివాస న్యూస్ ప్రతినిధి) అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీలో, ఆత్మీయ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, 15వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్, 13వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి గడిచిన 5 సంవత్సరాలుగా వార్డు అభివృద్ధికి కృషి చేసిన కౌన్సిలర్లు ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం అందుబాటులో ఉండి, కాలనీలో రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజ్, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి పనుల్లో వారు పోషించిన కీలక పాత్రను గుర్తుచేస్తూ స్థానిక కాలనీవాసులు వారిని ఘనంగా సన్మానించారు.

# మానవత్వం చాటుకున్న పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్

ఉమ్మడి కడప జిల్లా నివాస్ న్యూస్ ఉమ్మడి కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం ఇందిరమ్మ కాలని లో నివసిస్తున్న గురప్ప రజకుడు గత కొన్ని రోజుల క్రితం మైదుకూరు చెరువులో తన వృత్తిలో భాగంగా బట్టలు వుతుకునేందుకు వెళ్లి మృతి చేద్దినాడు ఆ విషయం తెలుసుకున్న ఇందిరమ్మా కాలని ఆర్ ఎం పీ వైద్యులు గాలితోటి వెంకటేశ్వర్లు పసుపులేటి వినోద్ కి తెలియజేశారు వినోద్ ఆ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కూమర్ కి తెలియజేశారు పవన్ కుమార్ వారికీ ఒక నెల సరుకులు ఇవ్వమని వినోద్ కి తెలియజేశారు గురప్ప కుటుంబం కి సోమవారం నాడు అక్కడ లోకల్ గా వున్నా పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పసుపులేటి వినోద్ గుర్రప్ప కుటుంబం కి ఒక నెల సరిపడ్డ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు వినోద్ మాట్లాడుతూ గురప్ప కుటుంబం కి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఆర్ ఎం




పి వైద్యులు గాలితోటి వెంకటేశ్వర్లు మధు బాబు మల్లికార్జున షైక్ అలీ గోవిందాయపల్లె వంశీ థిరసంతు సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర స్థాయి సమావేశం

## వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్

నివాస్ న్యూస్ నర్సంపేట/ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర స్థాయి సమావేశం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ అధ్యక్షతన హన్మకొండ జిల్లా నయీంనగర్ లోని మోషన్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశానికి జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, రాష్ట్ర చైర్మన్ నక్క గంగారాం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మానవ సమాజంలో మానవ హక్కులకు సంబంధించిన వివరాలతో పాటు చట్టాల పట్ల అవగాహన ఉండాలని అన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాఫియా వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయని కానీ రాష్ట్రంలో పోలీసు శాఖ అధికారులు డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టేందుకు పోలీసు శాఖ అధికారులు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్న ముఠాలను అరికట్టేందుకు కృషి చేస్తున్న పోలీసు శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి, పర్యావరణానికి,



మానవహక్కులకు ఎలాంటి నష్టం జరిగిన మా ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) సంస్థ సభ్యులు అండగా నిలిచి ఎక్కడ అన్యాయం అక్కడికి వెళ్లి అవసరం ఉన్న చోట ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉ ంటుందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానవహక్కుల కమిషన్ చైర్మన్ లను, లోకాయుక్త చైర్మన్లను నియమించి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజ్ చౌహాన్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ పరకాల సమ్మయ్య గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాటూరి రవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు భేతి విశ్వబంధు, ప్రధాన కార్యదర్శి చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శులు గాదెగోని బిక్షపతి గౌడ్, కొడకండ్ల శ్యామ్, వరంగల్ జిల్లా మహిళా కార్యదర్శి బండి విజయ, జిల్లా ఈసీ మెంబర్ కాసుల లక్ష్మణాచారి, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజలక్ష్మి, నూనె రంజిత్, మారపాక రమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు

# జిన్నారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

## -మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాట శ్రీనివాస్ గౌడ్





జిన్నారం: మార్చ్ 3 (నివాస న్యూస్ ప్రతినిధి) జిన్నారం మండలం జిన్నారం గ్రామంలోని శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, హిందూ సంప్రదాయాలలో దేవతా విగ్రహ ప్రతిష్ఠ ఎంతో పవిత్రమైన కార్యక్రమం. గ్రామంలోని భక్తుల నమ్మకానికి, సామూహిక శక్తికి ఇది ప్రతీక. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని ఆకాంక్షించారు.

# నేహా శర్మ మతి చెడే అందాలు



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ సరసన చిరుత చిత్రంలో నటించిన నేహాశర్మ కొద్ది రోజులుగా విదేశీ ఫుట్ బాల్ ఆటగాడు పీటర్ తో బహిరంగంగా షికార్లు చేయడం చర్చనీయాంశమైంది. మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ సరసన చిరుత చిత్రంలో నటించిన నేహాశర్మ కొద్ది రోజులుగా విదేశీ ఫుట్ బాల్ ఆటగాడు పీటర్ తో బహిరంగంగా షికార్లు చేయడం చర్చనీయాంశమైంది. ఈ భామ అతడితో ఎంతో చనువుగా కనిపించిన ఫోటోలు ఇంతకుముందు వైరల్ అయ్యాయి. పీటర్ స్లిస్కోవిక్ 33 ఏళ్ల క్రొయేషియన్ ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ క్రీడాకారుడితో నేహా శర్మ నిండా ప్రేమలో మునిగిందని కథనాలొచ్చాయి. ఇదిలా ఉండగానే ఈ బ్యూటీ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తూ, ఫీలర్లు వదులుతూనే ఉంది. తాజాగా ఓ త్రోబ్యాక్ ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసి, ఫ్యాన్స్ కి మతులు చెడగొట్టింది. బ్లాక్ టాప్, బ్లాక్ మినీ బాటమ్ తో నేహా శర్మ ఎంతో అందంగా, రొమాంటిగ్గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని ఫ్యాన్స్ వైరల్ గా షేర్ చేస్తున్నారు. నేహా శర్మ 2007లో చిరుత చిత్రంతో కథానాయికగా కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత బాలీవుడ్ లో మాత్రమే నటించింది. నేహా నటించిన చివరి హిట్ సినిమా అనే వెబ్ సిరీస్‌లో న్యాయవాది నిహారిక సింగ్ పాత్రలో ఆకట్టుకుంది. తదుపరి ఓ ప్రముఖ హీరో సరసన ఈ బ్యూటీ నటించనుందని సమాచారం. అయితే తెలుగు, తమిళంలో నటించేందుకు శర్మా గాళ్ అంతగా ఆసక్తిని కనబరచకపోవడం ఆశ్చర్యపరుస్తోంది.

# ఐకాన్ స్టార్ సినిమాలో విల్ స్మిత్ ప్రయత్నం ఫలించలేదా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తదుపరి చిత్రం ఏ డైరెక్టర్ తో అన్నది మరికొన్ని రోజుల్లో క్లారిటీ వస్తుంది. ముందుగా త్రివిక్రమ్ తో పట్టాలెక్కిస్తాడా? అట్లీని తెరపైకి తెస్తాడా? అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. అయితే నెట్టింట ప్రచారంలో చూస్తే అట్లీ పేరే వినిపిస్తుంది. ముందుగా అట్లీతోనే మొదలవుతుందని...2 026 లో గురూజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అట్లీ ప్రాజెక్ట్ కి సంబంధించి మరో ప్రచారం కూడా తెరపైకి వచ్చింది.



ఇందులో ఓ ప్రధాన పాత్ర కోసం హాలీవుడ్ నటుడు విల్ స్మిత్ ని తీసుకురావాలని భావించాడుట. కానీ విల్ స్మిత్ పారితోషికం చూసి అట్లీ వెనక్కి తగ్గుతున్నట్లు వినిపిస్తుంది. అయితే అట్లీ విల్ స్మిత్ ని తీసు కొచ్చేంత గొప్ప స్టోరీ సిద్ధం చేసాడా? అన్నది పెద్ద డౌట్. ఎందుకంటే అట్లీ సినిమాలన్నీ కమర్షియల్ గానే రెగ్యులర్ ఫార్మెట్ లో ఉంటాయి. అతడి కథలేవి గొప్పగా ఉండవు. నేల విడచి సాము చేయవు. హీరో స్టార్ డమ్ ని తెలివిగా స్క్రిప్ట్ లో కమర్శియల్ లైజ్ చేసి సినిమా తీయడం అన్నది అట్లీకే చెల్లింది.

మరి ఇలాంటి కమర్శియల్ స్టోరీ ఒకవేళ విల్ స్మిత్ వరకూ వెళ్లినా అంగీకరిస్తాడా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరి ఈ ఐడియా ఎలా వచ్చిందో? ఆ పెరుమాళ్లకే తెలియాలి. అలాగే ఈ సినిమాలో జాన్వీ కపూర్ ని హీరోయిన్ గా తీసుకుంటున్నారుట. ఇప్పటికే జాన్వీ తెలుగు సినిమాలు చేస్తోంది. ఈ కోణంలో బన్నీతో ఛాన్స్ వస్తే ఆమె వదలుకునే అవకాశకమే లేదు. దీన్ని గొప్ప అవకాశం భావించి అంగీకరిస్తుంది.

మరో సినిమాతో డేట్లు క్లాష్ కాకుండా ఉంటే చాలు కాదనకుండా ఒకే చేస్తుంది. జాన్వీ కాకుండా ఇంకా మరో ముగ్గురు భామల్ని సైతం స్క్రిప్ట్ డిమాండ్ చేస్తుందిట. అలాగే ఈ సినిమా బడ్జెట్ 600 కోట్లు అని సమాచారం. అందులో వంద కోట్లు అట్లీ-బన్నీ పారితోషకంగానే పోతుందిట. అంటే మిగతా బడ్జెట్ సినిమా నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఈ సినిమాతో నిర్మాణంలో బన్నీ వాటా దారుడిగా మారాలని చూసినా? ఆ ఛాన్స్ దక్కలేదని ఇప్పటికే ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే.


# కిరణ్ అబ్బవరం బంపర్ ఆఫర్.. కనిపెడితే క్రేజీ బైక్ గిఫ్ట్..

తన అప్ కమింగ్ మూవీ దిల్ రూబా మూవీ రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఏకంగా బైక్ ను గిఫ్ట్ గా ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం బంపర్ ఆఫర్ ప్రకటించారు. తన అప్ కమింగ్ మూవీ దిల్ రూబా మూవీ రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఏకంగా బైక్ ను గిఫ్ట్ గా ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. సినిమాలో ఉపయోగించిన బైక్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. అందుకు గాను దిల్ రూబా మూవీ స్టోరీ కనిపెడితే చాలని అన్నారు. ఇప్పటివరకు ప్రమోషన్లలో తాము పలు హింట్స్ ఇచ్చామని పేర్కొన్నారు. కథని ఎవరైతే ఊహించి తమకు చెబుతారో వాళ్లకు బైక్ గిఫ్ట్ ఇస్తానని తెలిపారు. తాజాగా ఆ విషయాన్ని అనౌన్స్ చేస్తూ వీడియో రిలీజ్ చేశారు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు




కొడుతూ వైరల్ గా మారింది. “దిల్ రూబా నా ప్రేమ, కోపం కలయికే. ఇదే నా లవ్ (బైక్). నా ఆర్ట్ డైరెక్టర్ చాలా కష్టపడి డిజైన్ చేశారు. ఈ బైక్ బయట మార్కెట్ లో దొరకదు. అందుకే మీకు ఇచ్చేదామనుకుంటున్నా. అది కావాలంటే మీరు పెద్దగా కష్టపడక్కర్లేదు. ఇప్పటి వరకు దిల్ రూబా నుంచి వచ్చిన పాటలు, టీజర్, ట్రైలర్ బట్టి మూవీ ప్లాట్ గెస్ చేయండి” అని చెప్పారు. “మోస్ట్ క్రియేటివ్ గా ఎవరు మూవీ కథ గెస్ చేస్తారో.. వాళ్లకు బైక్ ను ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఇచ్చేస్తాను.. ఈ బైక్ ను ఎవరు గెలుచుకుంటారో వాళ్లతో ఫస్ట్ డే ఫస్ట్ షో సినిమాకు వెళ్దాను. వెళ్లి ఎంజాయ్ చేద్దాం. నాకు బాగా నచ్చిన బైక్ ను గిఫ్ట్ గా ఇస్తా.

నివాస్ న్యూస్ సినిమా



## నివేక్ష హాట్ ఇన్ లెహంగా